# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 29.04.2025

24 క్యారెట్లు 91,215.00 | కిలో వెండి 1,07,745.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:178

www.vishalabharati.com


## మోదీ అఖిలపక్ష భేటీకి రాకపోవడం బాధాకరం



- కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే
- బీహార్‌లో ఎన్నికలపై ఉన్న మక్కువ
- దేశ సైన్యంపై లేదు
- కేంద్ర సర్కారు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు ఏప్రిల్ 23న ఢిల్లీలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు కావడాన్ని ఆయన తప్పుపట్టారు. "అన్ని పార్టీల ముఖ్య నేతలు ఆ సమావేశానికి వచ్చారు. కానీ ప్రధాని మోదీ రాకపోవడం బాధాకరం. బిహార్‌లో రాజకీయ ప్రసంగం ఇవ్వడానికి మాత్రం ఏప్రిల్ 24న

..మిగతా 2 లో

# మే1 నుంచి యుద్ధం స్టార్ట్!

## పాకిస్థాన్ నుంచి 1,000 మంది భారతీయులు తిరుగు ప్రయాణం

- బోర్డర్ గ్రామాలు ఖాళీ .. ప్రజలకు బీఎస్ఎఫ్ ఆదేశాలు
- ఆందోళనలో పంజాబ్ రైతులు.. క్షిపణులను పరీక్షించిన సైన్యం
- భారత్ మాపై దాడి చేయడం ఖాయం: పాక్ మంత్రి కీలక వ్యాఖ్యలు
- కశ్మీర్ దాడి తర్వాత భారత్ సైనిక చర్యకు దిగొచ్చు: పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం బలగాలను పటిష్టం చేశామని వెల్లడి
- తమ ఉనికికి ముప్పు వస్తేనే అణ్వాయుధాలు ప్రయోగిస్తామని స్పష్టం



తొలివెలుగు, హైదరాబాద్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్) దేశ సరిహద్దుల్లోని రైతులకు కీలక ఆదేశాలు ఇవ్వడం సంచలనంగా మారింది. సరిహద్దు వెంబడి ఉన్న రైతులు 48 గంటల్లో పంట కోత పూర్తి చేసి తమ పొలాలను ఖాళీ చేయాలని శనివారం బీఎస్ఎఫ్ అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. పెరిగిన భద్రతా చర్యల వల సరిహద్దు కంచె, జీరో లైన్ మధ్య ఉన్న సున్నితమైన జోన్‌లోని వ్యవసాయ భూమిని కలిగి ఉన్న రైతులు పొలాలను ఖాళీ చేయాలని బీఎస్ఎఫ్ కోరినట్లు సమాచారం. దీని వల్ల వేల మంది రైతులపై ప్రభావం పడుతుంది. 530 కి.మీ అంతర్జాతీయ సరిహద్దులో సుమారు 45,000 ఎకరాల సాగు ఎఫెక్ట్ అవనుంది. ముఖ్యంగా ఇది పంజాబ్ రైతులకు సవాల్‌గా మారింది. అమృత్‌సర్, తర్న్ తరణ్, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా జిల్లాల్లోని ఈ వ్యవసాయ ప్రాంతాలకు త్వరలో ప్రవేశం మూసివేయబడుతుందని, పరిస్థితి మరింత దిగజారితే వారి భూములకు నిరవధికంగా ప్రవేశం నిలిపేస్తామని

..మిగతా 2 లో



### భారత్ మాపై దాడి చేయడం ఖాయం: పాక్ మంత్రి

కశ్మీర్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ వైపు నుంచి సైనిక దాడి జరిగే అవకాశం ఉందని పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ముహమ్మద్ ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ దాడి తర్వాత ఇరు అణ్వస్త్ర దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. తన కార్యాలయంలో రాయిటర్స్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ, "భారత్ నుంచి దాడి జరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే మేము మా బలగాలను పటిష్టం చేశాం. ఈ పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది, ఆ నిర్ణయాలు తీసుకున్నాం" అని తెలిపారు. భారత దాడికి అవకాశం ఉందని తమ సైన్యం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని, అయితే దాడి ఎందుకు జరగనుందనే దానిపై మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు.



## ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైస్ చైర్మన్‌గా శాంతికుమారి

- ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న శాంతికుమారి
- 2023 జనవరిలో సీఎస్‌గా బాధ్యతలు

..మిగతా 2 లో



## బేషరతుగా శాంతి చర్చలకు సిద్ధం

- తాజాగా మరోకసారి కేంద్రానికి మావోయిస్ట్ పార్టీ లేఖ
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని విజ్ఞప్తి

..మిగతా 2 లో



## అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా చూస్తున్నాం

- మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- రాష్ట్రంలో అప్పల కుంపటిలా ఉన్నా అసంపూర్తిగానున్న డబుల్ బెడ్ రూం పూర్తి చేస్తున్నాం
- చట్టం అమలులో వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తాం
- ఒక చట్టం తెస్తే పేదవాళ్లకి, పెద్దవాళ్లకి అర్థమయ్యే విధంగా ఉండాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడికి మెచ్చే, నచ్చే ఒక అద్భుతమైన చట్టాన్ని అందించాలని భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో భూభారతిపై అవగాహన సదస్సులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రూ.8 లక్షల కోట్లకు పైగా ఆనాటి ప్రభుత్వ పెద్దలు అప్పులు చేసి పోయినా, నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా

..మిగతా 2 లో

## రైతులు ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వ సంరక్షకులు

- గ్రీన్ రెవల్యూషన్, ఉపాధి హామీ, రైతు రుణమాఫీ, వ్యవసాయ కమిషన్ కాంగ్రెస్ ప్రభుత్వాల చలువే
- దేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ భాగస్వామ్యం తగ్గుతుంది
- కేరళ రాష్ట్ర రైతులు కార్మికుల మహాసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



..మిగతా 3 లో

## అప్పులు చేసిందే కేసీఆర్..!

కేసీఆర్ వరంగల్ సభలో కాంగ్రెస్ పై చేసిన విమర్శలకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాలని, తెలంగాణను అప్పలపాలు చేసింది కేసీఆరే అని ఆరోపించారు. పథకాల అమలులో కమిట్మెంట్ తో ఉంటామన్నారు. ఈ క్రమంలో సొంతపార్టీ ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. కేసిఆర్ బయట మీటింగ్ లు పెట్టి విమర్శలు చేయడంకాదు... అసెంబ్లీకి వచ్చి విమర్శలు చేస్తే తాము సమాధానం చెబుతామన్నారు. తెలంగాణను విధ్వంసం చేసిందే కేసీఆర్ అని అన్నారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని అప్పలపాలు చేసింది ఈ కేసీఆర్ కాదా? ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి కారకుడు కాదా? అని నిలదీసారు.

- తెలంగాణకు మొదటి విలన్ ఆయనే..
- బయట మీటింగ్ లు పెట్టి విమర్శలు చేయడంకాదు అసెంబ్లీకి రావాలి
- మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని అప్పలపాలు చేసింది నిజం కాదా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- చేసిన పనులు చెప్పకోలేకపోతున్నాం.. ఇకపై దూకుడుగా వెళ్తాం : సీఎం



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తమ ప్రభుత్వం కేసీఆర్ మాదిరిగా పథకాలను ప్రారంభించి గాలికి వదిలేయనని... కమిట్ మెంట్ తో అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చూస్తానని అన్నారు. రాజకీయాలైనా, పాలన అయినా కమిట్ మెంట్ తో చేస్తానన్నారు. ఇంకా 20 ఏళ్లు తాను రాజకీయాల్లో ఉంటాను... ప్రజాసేవ చేస్తూనే ఉంటానని రేవంత్ అన్నారు. ప్రభుత్వం చాలా పనులు చేస్తోంది... కానీ చేసిన పనులన్నీ చెప్పుకోలేకపోతుందన్నారు. ఇకపై కొంచెం స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉందని రేవంత్ అన్నారు.

**ఎమ్మెల్యేల తీరుపై రేవంత్ అసహనం**

కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై సీఎం రేవంత్ అసహనం వ్యక్తం చేసారు. ఎంతచెప్పినా కొందరు ఎమ్మెల్యేలు తీరు మార్చుకోవడంలేదని... ప్రజల్లోకి వెళ్లడంలేదని

..మిగతా 3 లో

## అధోగతి పాల్జేసి ప్రేలాపనాలా?

- కృష్ణానది జలాలను అప్పనంగా ఆంధ్రప్రదేశ్ కు మళ్లిచ్చింది మీరు కాదా?
- పదేళ్ల మీ పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ధ్వజమెత్తిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అప్పులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది చాలక నిజాయితీతో సమర్థవంతంగా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శలు చేయడం పట్ల రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల

..మిగతా 2 లో



## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- త్వరలోనే భారీ సంఖ్యలో పోలీసు ఉద్యోగాల భర్తీ-

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
29.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇండియా, పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలి

విశాలభారతి, వెబ్ డెస్క్: ఇండియా, పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని డ్రాగన్ దేశం చైనా కోరింది. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుతం ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మరో వైపు కొన్ని రోజుల నుంచి నియంత్రణ రేఖ వద్ద ఇరు దేశాల బలగాలు ఫైరింగ్‌కు పాల్పడితున్నాయి. ఈ నేపథ్యంలో చైనా విదేశాంగ ప్రతినిధి గువో జాయికున్ మీడియాతో మాట్లాడుతూ ఈ అభ్యర్థన చేశారు.ఇరు దేశాలు సంయమనం పాటిస్తాయని ఆశిస్తున్నామని, ఒకర్ని ఒకరు కలుసుకుని.. చర్చల ద్వారా విబేధాలను పరిష్కరించుకోవాలని, ప్రాంతీయ స్థిరత్వాన్ని, శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నట్లు చైనా ప్రతినిధి జాయికున్ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల్ని చల్లార్చే ఎటువంటి చర్యనైనా స్వాగతిస్తామని చైనా పేర్కొన్నది.ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు కొత్త ఉద్రిక్తతలకు దారి తీశాయి. నాలుగు ఏళ్ల తర్వాత మళ్లీ ఇండో, పాక్ బోర్డర్ వద్ద కాల్పులు ఘటనలు జరిగాయి. ఇక పెహల్గామ్ దాడికి తామే కారణమని చెప్పకున్న ద రెసిస్టెన్స్ ఫ్రంట్.. ఇప్పుడు ఆ ఘటనతో తమకు బాధ్యత లేదని చెప్పకున్నది. ఉగ్రదాడి ఘటనపై తటస్థ విచారణకు సహకరించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ ఫరీఫ్ కోరారు.



# అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా చూస్తున్నాం

తరువాయి భాగం

కొనసాగిస్తున్నామన్నారు. ఒక చట్టం తెస్తే పేదవాళ్లకి, పెద్దవాళ్లకి అర్థమయ్యే విధంగా ఉండాలని, 18 రాష్ట్రాలకు అధికారులను పంపించి అక్కడ సర్వే చేయించి, భూభారతి చట్టం2025ను రూపొందించామన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించామని, అంతేకాకుండా పబ్లిక్ డొమైన్లో కూడా పెట్టామన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి వచ్చిన మంచి సలహాలను కూడా స్వీకరించామని పేర్కొన్నారు. తెచ్చిన చట్టాన్ని ప్రజలపై రుద్దొద్దని, చట్టం పనితీరును చూడడానికి నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల రెవెన్యూ గ్రామాలలో ప్రవేశపెట్టి పరిశీలిస్తున్నామని తెలిపారు.అక్కడ చట్టం అమలులో వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. చట్టమంటే ఒక చుట్టంలా ఉండాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీనియర్ నాయకులు, కేబినెట్ మంత్రుల ఆలోచన మేరకు 50 సంవత్సరాల వరకు దేశంలోనే ఒక రోడ్ మ్యాప్ చట్టంలా భూభారతి తీసుకువచ్చామని తెలిపారు. రైతుల పట్టా భూములు ప్రభుత్వ భూములుగా ధరణిలో ప్రత్యక్ష్యం కావడంతో, ఆ భూములను అవసరాలకు అమ్ముకోలేక రైతుల కుటుంబాలు సర్వనాశనమయ్యాయని వాపోయారు.ధరణి చట్టాన్ని అద్భుతమైన చట్టంగా చెప్పిన కేసీఆర్కు ఆ ధరణి చట్టమే వారి పదవులన్నీ ఊడగొట్టిందని గుర్తు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో సమాధానం చెప్పడానికి తమ బచ్చాగాళ్లు చాలు అంటున్నారనీ, వాళ్లు బచ్చాగాళ్లు కాదని, అచ్చంఆంబోతులు అని ఎద్దేవా చేశారు. ఎల్కతుర్తి సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దుఃఖమస్తుందని చెప్పారని, మంచి చట్టం తీసుకువచ్చినందుకు దుఃఖం వస్తుందా, పేదవాళ్లకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఇస్తున్నందుకు దుఃఖం వస్తుందా? ఎందుకు దుఃఖం వస్తుందని ప్రశ్నించారు.

మొన్నటి సభలో ధరణి గురించి మాట్లాడి ఉంటే వివిధ రూపాల్లో సభకు తీసుకువచ్చిన ప్రజలే కేసీఆర్ పైకి చెప్పులు విసిరే వారనీ మంత్రి పొంగులేటి మండిపడ్డారు. రాష్ట్రంలో అప్పుల కుంపటి ఉన్నా మిగిలిన అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేయిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇళ్లు, ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకున్నందుకు కేసీఆర్కు దుఃఖం ఆగడం లేదో, లేక పదవి పోయినందుకు దుఃఖం ఆగడం లేదో చెప్పాలని సవాల్ విసిరారు.

# ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైస్ చైర్మన్‌గా శాంతికుమారి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన కే రామకృష్ణారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే పదవి విరమణ చేయబోతున్న ప్రస్తుత సీఎస్ శాంతి కుమారిని ప్రభుత్వం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు సోమవారం జీవోను జారీ చేసింది. సీఎస్‌గా పదవీ విరమణ చేసిన అనంతరం ఆమె ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఆమె ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ (GD)గా సైతం అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

శాంతికుమారి 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2023 జనవరిలో అప్పటి ప్రభుత్వం ఆమెను సీఎస్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె తెలంగాణ తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రికార్డులకెక్కారు. శాంతి కుమారి మెరైన్ బయాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్, యునైటెడ్ స్టేట్స్‌లో ఎంబీఏ డిగ్రీ పూర్తి చేశారు. మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, సిల్ డెవలప్‌మెంట్, అటవీశాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా, మెదక్ కలెక్టర్‌గా, ఇంధన శాఖ, సాంఘిక సంక్షేమశాఖల్లో డిప్యూటీ సెక్రటరీగా, డైరెక్టర్‌గా, సర్వే సెటిల్మెంట్ విభాగంలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల్లో కమిషనర్‌గా, జాయింట్ సెక్రటరీగా, సెర్ప్ అదనపు సీఈవోగా పనిచేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2015 మే నుంచి 2018 మార్చి వరకు సీఎంవోలో ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. టీఎస్ఐపాస్ అమలులో కీలకపాత్ర పోషించారు. 'ఇండస్ట్రీ చేజింగ్ సెల్'కు స్పెషల్ సెక్రటరీగా పనిచేశారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహించారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు అటవీశాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2013 ఆగస్టు నుంచి 2015 మే వరకు దాదాపు రెండేండ్ల పాటు ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో భాగస్వామి అయ్యారు. 1990 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఛాంగ్లాంగ్ జిల్లా కలెక్టర్‌గా విధులు సైతం నిర్వర్తించారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలోని పోలీసు శాఖలో మరోసారి భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలకు కసరత్తు మొదలైంది. తాజా అంచనాల ప్రకారం సుమారుగా 12 వేల వరకు ఖాళీలు ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన వెంటనే అధికారులు ప్రతిపాదనలు పంపేందుకు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొంతకాలంగా పోలీసుశాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న విషయం తెలిసిందే. వాస్తవానికి రిటైర్డ్ ద్వారా అవుతున్న ఖాళీలనే భర్తీ చేస్తుంటారు. లుంబినీపార్కు, గోకుల్‌చాట్ వద్ద బాంబు పేలుళ్ల సంఘటన చోటు చేసుకోవడంతో పోలీసు శాఖను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఒకేసారి 35 వేల పోలీసు నియామకాలను చేపట్టాలని నిర్ణయించింది. ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయడం సాధ్యం కానందున, దఫదఫాలుగా నియామకం కొనసాగుతోంది. వివిధ కారణాలతో భర్తీ ప్రక్రియ అప్పుడప్పుడు వాయిదా పడుతోంది. కొత్తగా మంజూరైన పోస్టుల నియామక ప్రక్రియ చివరిదఫా 2022 సంవత్సరంతో పూర్తయింది.

అప్పుడు తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు 17 వేల పోస్టులను భర్తీ చేసింది. 2022లో చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సై, కానిస్టేబుల్స్‌కు 2024లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందించారు. ఇప్పుడు మరోసారి భారీ సంఖ్యలో పోలీసు నియమకాల భర్తీకి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం కానిస్టేబుల్, ఎస్సై స్థాయిలో దాదాపు 12 వేల వరకు ఖాళీలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సంఖ్య ప్రస్తుత సంవత్సరం పదవీ విరమణలతో ఇంకాస్త పెరిగే అవకాశముంది.

ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచుతూ 2021 ఏప్రిల్‌లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మే1 నుంచి యుద్ధం స్టార్ట్!

తరువాయి భాగం



గ్రామాల గురుద్వారాల ద్వారా హెచ్చరికల ప్రకటనలు చేశారు. ఈ పరిస్థితిపై సరిహద్దు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం తమ పశువులకు చాలా అవసరమని, శాంతి ఉన్నంత వరకు తాము పనిచేయడానికి అనునమతించాలని రైతులు కోరుతున్నారు. ఇటీవల వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో గోధుమ పంట కోత ఇప్పటికే ఆలస్యమైంది. ఈ పరిస్థితుల్లో ఈ ఆదేశాలు వచ్చాయని వారు వాపోతున్నారు. అయితే, రైతులు ప్రయోజనాలను మేము అర్థం చేసుకున్నామని, దీని కన్నా దేశ ప్రయోజనాలు, భద్రత ముఖ్యమని బీఎస్ఎఫ్ అధికారులు చెబుతున్నారు. పంటల వల్ల గస్తీకి ఇబ్బందులు కలగకుండా బీఎస్ఎఫ్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, పాకిస్తాన్‌తో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడితో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో సన్నద్ధతను పరీక్షించుకునేందుకు వీటిని ప్రయోగించింది. సముద్ర జలాల్లో ఎప్పుడైనా.. ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ నేవీ సిద్ధమని ప్రకటించింది.

**పాకిస్థాన్ నుంచి 1,000 మందికి పైగా భారతీయులు తిరుగు ప్రయాణం**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న భారతీయులు తమ ప్రయాణాలను అర్థాంతరంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వస్తున్నారు. గత ఆరు రోజుల్లో వెయ్యి మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా భారతదేశానికి చేరుకున్నారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీసాలు రద్దు కావడంతోనే వారు తమ పర్యటనలను కుదించుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది.

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత నెలకొన్న పరిస్థితుల కారణంగా, పాకిస్థాన్‌లో ఉన్న భారతీయుల వీసాలపై ప్రభావం పడింది. దీనితో అక్కడ వివిధ పనులపై వెళ్లిన వారు, యాత్రికులు తమ పర్యటనలను మధ్యలోనే ముగించుకుని వెనక్కి వస్తున్నారు. గత ఆరు రోజుల వ్యవధిలో 1,000 మందికి పైగా భారత పౌరులు వాఘా సరిహద్దు చెక్‌పోస్ట్ ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చినట్లు ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు.

ఇదే సమయంలో, భారతదేశంలో ఉన్న పాకిస్థానీయులు కూడా తమ దేశానికి తిరిగి వెళుతున్నారు. గత ఆరు రోజుల్లో 800 మందికి పైగా పాకిస్థానీ పౌరులు వాఘా మార్గం ద్వారా స్వదేశానికి చేరుకున్నారని సదరు అధికారి వివరించారు. ఒక్క ఆదివారం రోజే 115 మంది భారతీయులు పాకిస్థాన్ నుంచి రాగా, 236 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.అయితే, ఈ పరిణామాల మధ్య ఇరు దేశాలకు చెందిన దీర్ఘకాలిక వీసాలు కలిగిన వారు స్వదేశాలకు తిరిగి వెళ్లే విషయంలో కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కూడా అధికారి తెలిపారు. ఇరు దేశాల మధ్య రాకపోకలపై ప్రస్తుత ఆంక్షలు లేదా నిబంధనల మార్పులు వీరి ప్రయాణాలకు ఆటంకం కలిగిస్తోందని సమాచారం. సరిహద్దుల వద్ద ప్రయాణికుల రద్దీ పెరగడంతో పాటు, వీసా సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని సమాచారం.



# బేషరతుగా శాంతి చర్చలకు సిద్ధం

- తాజాగా మరొకసారి కేంద్రానికి మావోయిస్ట్ పార్టీ లేఖ
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని విజ్ఞప్తి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

నిర్దిష్ట కాల పరిమితితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, ఎలాంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర కమిటీ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గత 2024 జనవరి నుంచి కేంద్ర, రాష్ట్ర పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు ఆపరేషన్ 'కగార్' పేరుతో మావోయిస్టు విప్లవోద్యమ ప్రాంతాల్లో వందలాది మంది మావోయిస్టులను, అమాయక ఆదివాసులను హత్య చేస్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. దీన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా అనేక ప్రజాస్వామిక, విప్లవ ప్రజా సంఘాలు, పార్టీలు, సామాజిక సంస్థలు, కార్యకర్తలు, ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ మేధావులు వందలాది మంది ఉద్యమిస్తున్నారని, ఆపరేషన్ 'కగార్'ను తక్షణం నిలిపివేసి, కాల్పులు విరమించి ప్రభుత్వం, మావోయిస్టులు కలిసి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారని తెలిపారు.

**శాంతి చర్చలకు సిద్ధం**

ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని మార్చి 28వ తేదీన ఒక పత్రికా ప్రకటనలో తెలిపామని, తమ పీ.ఎల్.జీ.ఏ. బలగాల సాయుధ చర్యలను నిలిపివేయాలని తమ నేతలు ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. శాంతి చర్చలకు సన్నద్ధతపై ఇప్పటికే మూడు ప్రకటనలు విడుదల చేసినా.. ప్రభుత్వ హత్యాకాండ కొనసాగుతూనే ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు తమ పార్టీ ఎలాంటి షరతులు లేకుండా చర్చలకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఈ విధంగా హత్యాకాండలు సాగిస్తే శాంతి చర్చల కోసం కొనసాగుతున్న ప్రక్రియకు ఏమాత్రం అర్థం లేకుండా పోతుందని అభయ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం కోసం ఈ హత్యాకాండలను ఆపాల్సిందిగా, దేశవ్యాప్తంగా ఛత్తీస్ గఢ్, ఝార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో సమయావధితో కూడిన కాల్పుల విరమణను ప్రకటించాల్సిందిగా మరోసారి మావోయిస్టు పార్టీ

# అధోగతి పాల్జేసి ప్రేలాపనాలా?

తరువాయి భాగం

శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిందే తడవుగా అభివృద్ధి, సంక్షేమానికి రూట్ మ్యాప్ రూపొందించుకుని ముందుకు పోతున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం పట్ల ఆయన కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రంలో నీ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అదనపు బ్లాక్ నిర్మాణం శంకుస్థాపనతో పాటు 46 కోట్ల అంచనా వ్యయంతో నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల,దోమలపల్లి గ్రామాలలో నిర్మించిన ఎస్.ఎల్.బి.సి హైలెవల్ మూడు ఎత్తి పోతల పధకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. నల్గొండ, భోనగిరి లోకసభ సభ్యులు కుందురు రఘువిర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశం, కుందురు జయదిర్ రెడ్డి,బాలు నాయక్,మందుల శామ్యేల్, బి.లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్, ఎస్.పి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్బంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం రోజున వరంగల్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రజలు నిజ నిజాలు గ్రహించి నందునే మొన్నటి ఎన్నికల్లో ఇంటికి పంపడంతో పాటు లోకసభ ఎన్నికల్లో రిక్త హస్తం చూపించినా బి.ఆర్.ఎస్ గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో అప్పనంగా ఆంధ్రప్రదేశ్ కు 500 టి.యం.సి లు అప్పనంగా అప్పగించింది చాలక కాంగ్రెస్ పార్టీ పై మా ప్రభుత్వంపై ఎదురు దాడి చేయడం హేయమైనదని ఆయన అభివర్ణించారు.

కృష్ణానది జలాశయాలలో 899 తెలంగాణాకు కేవలం 299 టి.యం.సి ల కేటాయింపుకు అంగీకరించి రాష్ట్రాన్ని అన్యాయం చేసింది చాలదా అని ఆయన విరుచుకుపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణా రాష్ట్ర హక్కుగా ఉన్న 500 టి.యం.సి ల నీటివాట కోసం పోరాటం చేస్తుందన్నారు. పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో చేసిన అప్పు భవిష్యత్ తరాలకు కుడా భారంగా పరిణమించిందని,అంత అప్పు చేసినా గత ప్రభుత్వం సాధించింది శూన్యంగా మారిందని ఆయన దెప్పిపొడిచారు. సాగునీటి ప్రాజెక్టులపై కోటి 81 లక్షల కోట్లు ఖర్చు పెట్టడమే ఇందుకు అద్దం పపుతుందన్నారు.అయినా సాగునీటి విస్తీర్ణంలో కొత్తగా సాదించేదేమి లేదని ఆయన అన్నారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పై 27,000 వేల కోట్లు,సీతారామ ఎత్తిపోతల పథకంపై 9,000 కోట్లు ఖర్చు చేసినా సాగులోకి కొత్తగా ఒక్క ఏకరా రాలేదని ఆయన దుయ్యబట్టారు.

# మోదీ అఖిలపక్ష భేటీకి రాకపోవడం బాధాకరం

తరువాయి భాగం



మోదీజీ వెళ్లారు. అఖిలపక్ష సమావేశానికి హాజరై ప్రభుత్వం వద్దనున్న ప్రణాళికను ప్రధాని వివరించి ఉండాల్సింది. మా నుంచి ఎలాంటి సహకారం కావాలో అడిగి ఉండాల్సింది'' అని ఖర్గే వ్యాఖ్యానించారు. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంవిధాన్ బచావో' ర్యాలీలో పాల్గొని పార్టీ చీఫ్ ప్రసంగించారు.కేంద్ర సర్కారు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. వాటిని వాడుకొని కాంగ్రెస్ నేతలను వేధిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎదగడాన్ని బీజేపీ లాంటి పార్టీలు ఓర్వలేవు. మేం అణచివేతకు కునారిల్లిపోయే రకం కాదు. కాంగ్రెస్ కాస్త బలంగా కనిపించగానే బీజేపీ వాళ్లు కలవరపడతారు. మా పార్టీ నేతలను బలహీనపర్చేందుకు కుట్రలు పన్నుతారు. కొందరు నేతలపై కేసులు పెట్టినంత మాత్రాన యావత్ ప్రజాస్వామిక వ్యవస్థ బలహీనపడదు. బీజేపీ వాళ్లు దేవుడి పేరు స్మరిస్తారో లేదో తెలియదు కానీ, మా నేతల పేర్లయితే నిత్యం స్మరిస్తారు. మా స్థాయిలో భారత దేశానికి ఏ పార్టీ కూడా సేవలు చేయలేదు. ఎరువుల భద్రత, ఉపాధి హామీ పథకం, విద్యా వసతులను మేమే దేశ ప్రజలకు ఇచ్చాం. తప్పకుండా మేం కేంద్రంలో అధికారంలోకి వస్తాం'' అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
29.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సిద్దాపూర్ గ్రామనికి నిధులు మంజూరు

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండలం సిద్దాపూర్ గ్రామ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి దేవాదాయ శాఖా నుండి నిధులు కావాలని అడగగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావుని సంప్రదించగా దేవాదాయ శాఖా మంత్రి వర్యులు కొండా సురేఖ తో మాట్లాడి 5000000 యాభై లక్షల నిధులను మంజూరి చేసిని జీవో లేఖని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలకు అందజేశారు. నిధులను మంజూరు చేపించినందుకు మంత్రి సురేఖ, జూపల్లి కృష్ణారావుకి, వినయ్ కుమార్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదోడి బియ్యంతో డొంకేశ్వర్ మండల నాయకులు సహా పంక్తి భోజనం

**ఆర్మూర్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా పేదలకు పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో డొంకేశ్వర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మల పోషన్న కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన దొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భుమేష్ రెడ్డి ,డొంకేశ్వర్ పిఎసిఎస్ చైర్మన్ భరత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ హరిదాస్ మరియు మండల ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లండన్ లో తప్పిపోయిన ఇండియన్ విద్యార్థి

- స్పందించిన సీఎంఓ

**బాల్కొండ, విశాలభారతి:**



నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన అనురాగ్ విద్యార్థి వీసాపై జనవరిలో లండన్ కు వెళ్ళాడు. యూకేలోని కార్డిఫ్ ప్రాంతంలో ఈనెల 25న సాయంత్రం నుంచి తన కుమారుడు జాడ తెలియకుండా పోయాడని హరిత తన వినతిపత్రంలో తెలిపారు. లండన్ లో తప్పిపోయిన తన కుమారుడు నల్ల అనురాగ్ రెడ్డి జాడ వెతికి తెలుసుకొని ఇండియాకు వాపస్ తెప్పించాలని విద్యార్థి తల్లి హరిత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రికి సోమవారం వినతి పత్రం పంపారు.వెంటనే స్పందించిన ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ముఖ్యమంత్రి కార్యాలయం సీఎంఓ,జిఎడి ఎన్నారై అధికారులతో మాట్లాడారు ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలోని విదేశాంగ శాఖకు,లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు లేఖలు రాశారు.

# ఇసుక డంప్ ను సీజ్ చేసిన అధికారులు

**బాల్కొండ, విశాలభారతి:**



భీమ్గల్ మండలం బెజ్జోర గ్రామం శివారులో అక్రమ ఇసుక డంప్ ను సీజ్ చేసినట్లు ఎమ్మార్వో షబ్బీర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోమవారం బెజ్జోర గ్రామ శివారులో ఇసుకను డంప్ చేశారని అందిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా సుమారు 22 ట్రాక్టర్ ట్రిప్పుల అక్రమ ఇసుక డంపు వుంది.ఇసుక డంపును రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో సీజ్ చేశామని తెలిపారు.ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బాలయ్యకు పద్మభూషణ్

- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న బాలయ్య
- సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం
- కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పౌర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ సంప్రదాయ తెలుగు వస్త్రధారణ అయిన పంచెకట్టులో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు.

భారతీయ సినిమా రంగానికి, సమాజానికి నందమూరి బాలకృష్ణ అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఈ పద్మ భూషణ్ అవార్డును ప్రకటించిన విషయం విదితమే. నటుడిగా చిత్ర పరిశ్రమకు చేసిన సేవలతో పాటు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా అందిస్తున్న సేవలను పరిగణనలోకి తీసుకుని ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. దివంగత ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ, తన సుదీర్ఘ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇప్పటికీ యువ కథానాయకులకు దీటుగా వరుస సినిమాల్లో నటిస్తూ తన ఉత్సాహాన్ని చాటుకుంటున్నారు. మాస్, యాక్షన్ చిత్రాలతో పాటు, పౌరాణిక, చారిత్రక, సాంఘిక పాత్రలలో కూడా తనదైన నటనతో మెప్పించారు. గతంలో కూడా ఆయన అనేక ఫిలింఫేర్, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలు అందుకున్నారు.

## కరపత్రాలు ఆవిష్కరణ

**బాల్కొండ, విశాలభారతి:**



మెట్ పల్లి పట్టణంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. బడుగు బలహీన వర్గాలకు పిలుపునిచ్చారు.అలాగే 2587వ బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాలకు దిశ నిర్దేశం చేసేందుకు పలువురు ప్రముఖులు హాజరు అవుతున్నారు.ఆ సభను విజయవంతం చేయాలని భీమ్‌గల్ మండల నాయకులు బట్టు అనిల్, భీమ రవీందర్, మేకల శ్రీనివాస్, చింతలూరు అవినాష్, బట్టు సునీల్ ,బద్దం అవినాష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ, మాదిగ ఉపకులాలు ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చెందాలి

- వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి
- ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ మాజీ యూజీసీ డీన్

**విశాలభారతి, హైదరాబాద్,:**




ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ విస్తృతస్థాయి సమావేశం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సదస్సుకు స్వాగత ఉపన్యాసం డాక్టర్ వెంకటీ గల్ల వెంకట్, సభా అధ్యక్షత గాదే వెంకట్ వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ మాజీ యూజీసీ డీన్, పానుగోటి కృపాకర్ మాదిగ MRPS సీనియర్ నాయకులు, విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్, సి.బి. ప్రసాద్,డాక్టర్ మేడి రమణ మాదిగMRPS జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ నంద్రు నరసింహ రావు మాదిగ MRPS తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేష్ తదితరులు హాజరై వారు మాట్లాడుతూ sc వర్గీకరణ తర్వాత మాదిగ, మాదిగ ఉపకులాలు ఆర్థిక రాజకీయ ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఈ వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు మాత్రమే చదువుకున్నవారికి మాత్రమే ఉపయోగపడుతుంది. మిగతా చదువులేని వర్గాలు sc,st లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో పూర్తిస్థాయిలో వినియోగించుకొని అభివృద్ధి పనులు అభివృద్ధి చెంది తన యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఈ యొక్క మాదిగల బతుకులను చూసి చెలించి 30 సంవత్సరాల వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసినందుకు వారికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు, వర్గీకరణ అంశాన్నీ పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించినటువంటి ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ప్రత్యేక ధన్యవాదాలు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు, విద్యార్థులు తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గురించి ముఖ్య అతిథులు వివరించడం జరిగింది. వర్గీకరణ అవకాశాలను ఎలా అందుపుచ్చుకోవాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు, దర్శనం జాన్, హరినాథ్ గోపాల్ దాస్, డాక్టర్ దూడపాక సురేష్, కొమ్ము అంబేద్కర్,డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు,ఎడవెల్లి గోపి, నవీన్ రాజు, కాంపాటి వెంకన్న, డాక్టర్ మాడుగుల నరసింహ* మాట్లాడుతూ తదితర విద్యార్థి నాయకులు విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# రైతులు ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వ సంరక్షకులు

**విశాలభారతి:స్టేట్ బ్యూరో:**

రైతులు మన ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులు, కార్మికుల మహాసభలో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయం ఒక జీవన విధానం అన్నారు. అలాంటి వ్యవసాయ రంగం నేడు అకాల వర్షాలు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్ ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, మారిన వాతావరణ ప్రభావం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది అని వివరించారు.

భారతదేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ భాగస్వామ్యం క్రమంగా తగ్గుతుంది అన్నారు. 2016లో 17.5% కాగా ప్రస్తుతం అది 14% గా నమోదు అయ్యింది.. అయినప్పటికీ సగం జనాభా వ్యవసాయ రంగం తోనే ముడి వేసుకుని ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మనం చరిత్రను చూసి నేర్చుకోవాలి, స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ వ్యవసాయ రంగ అభివృద్ధికి కట్టుబడి పని చేసింది అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి నేతల సారథ్యంలో హరిత విప్లవాన్ని సహకారం చేశారని, అధిక ఉత్పత్తి ఇచ్చే విత్తనాలు, మెరుగైన నీటిపారుదల వ్యవస్థ, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ చర్యల మూలంగా ధాన్యం ఉత్పత్తి 55 మిలియన్ టన్నుల నుంచి 1978 79 నాటికి 131 మిలియన్ టన్నులకు పెరిగింది, ఈ పరిణామం కేవలం వ్యవసాయం వృద్ధికే కాదు కాదు గ్రామీణ ఉపాధిని ఆర్థిక శక్తిని బలోపేతం చేసింది అని అన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కాంగ్రెస్ విజయం వేసింది, 1965 లో లాల్ బహదూర్ శాస్త్రి మద్దతు వ్యవసాయ ధరల కమిషన్ స్థాపించారు. ఇందిరా, రాజీవ్ గాంధీ ల కాలంలో వ్యవసాయ ధరల కమిషన్ ను మరింత బలోపేతం చేశారని తెలిపారు. రైతులను స్వతంత్రులను చేసేందుకు రుణమాఫీ అవసరం అన్నారు. 2008లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 71,000 కోట్ల రుణాలను మాఫీ చేసింది, దీని ద్వారా దేశంలో 3.68 కోట్ల మంది రైతులకు ఉపశమనం కలిగిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆశీర్వాదంతోనే ఏర్పడింది అన్నారు. ఇప్పటివరకు ఇరవై ఒక్క వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 పెట్టుబడి మద్దతుగా అందిస్తున్నాం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్, 10,547 కోట్ల విలువైన పంటల సేకరణ వంటి చర్యలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టినట్టు వివరించారు.

సమాజాన్ని నడిపించేది అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులే అన్నారు. తక్కువ వేతనాలు, రక్షణ లేని పరిస్థితులు వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల కాలం నుంచి కాంగ్రెస్ కార్మికుల హక్కుల కోసం పోరాడింది అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16,19, 23, 24, 39, 41, 42, 43, 43 ఏ, 54 కాంగ్రెస్ ప్రభుత్వ ప్రేరణతోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రతి గ్రామస్తునికి 100 రోజుల ఉపాధి హామీని కల్పించింది అన్నారు. ప్రపంచంలోనే ఇది ప్రథమ నిబంధన, ఈ పథకం గ్రామీణుల వేతనాలు పెంచింది, వలసలను తగ్గించింది, వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఉపాధి, ఆదాయాన్ని స్థిరంగా అందిస్తున్నాం, అసంఘటిత రంగ కార్మికులకు డిజిటల్ నమోదు ద్వారా బీమా, పెన్షన్ వంటి సహకారం అందిస్తున్నట్టు వివరించారు. ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఎకరానికి 12,000 ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని వివరించారు. జిగ్ వర్కర్ల హక్కులను గుర్తించి, వారికి ఆరోగ్య భీమా, సామాజిక భద్రత కల్పించే విధానాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తుంది అన్నారు. ప్రతి రైతు అభివృద్ధి ప్రయాణంలో మనం భాగస్వామి కావాలి, ఈ కార్మికుడు ఒంటరిగా ఉండకూడదు, కర్షకుడిని రక్షించండి, కార్మికుడిని కాపాడండి అనే నినాదం ఈ సదస్సుకు ఒక కొత్త దిక్సూచి కావాలి అన్నారు. కేరళ భూమి సాధారణమైనది కాదు త్యాగాలు, పోరాటలతో పునీతం అయింది అన్నారు. పున్నప్ర, వయలార్ వంటి ప్రజా ఉద్యమాలు వ్యవసాయ కూలీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు మరువలేనివి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు రైతు, కార్మికుల వెంట నడిచింది, గాంధీజీ స్వరాజ్య పిలుపు నుంచి కేరళ భూ సంస్కరణల వరకు ఇది స్పష్టం అయ్యింది అన్నారు. గౌరవం అనేది ఒకరు ఇచ్చేది కాదు అది అందరికీ లభించాల్సిన హక్కు అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఆంటోని జోసఫ్ ఎమ్మెల్యే సన్నీ జోసెఫ్, డిసిసి అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు చేసిందే కేసీఆర్..!

**తరువాయి భాగం**



ఆగ్రహం వ్యక్తం చేసారు. నియోజకవర్గాల్లో కాకుండా హైదరాబాద్ లో తిరిగేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఇలాగైతే నడవదని అన్నారు. ఇకపై అయినా నియోజకవర్గంలోనే ఎక్కువ సమయం గడపాలని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలను ఆదేశించారు. సీఎల్పీ సమావేశాల్లోనూ అందరికీ ఇదే చెబుతున్నామని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పనితీరు గురించి తెలియజేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందంటే చేసి తీరుతుంది అనే పేరు ప్రజల్లో రావాలన్నారు. అధికారంలోకి వచ్చాక ఇంతకాలం ఎలా ముందుకు వెళ్లాలి అన్న ప్లానింగ్ కే సరిపోయింది.... ఇకపై దూకుడుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ అన్నారు. పథకాల అమలుపై ఫోకస్ పెడతామన్నారు. అర్హులకు ప్రతి పథకం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**అరెస్టులు చేస్తే ఏమవుతుందో తెలుసా?**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు అవినీతిని బైటపెట్టి జైల్లో పెడతామన్న మాటను రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ పై కేసులు పెట్టగా విచారణ కొనసాగుతోంది... చట్టపరిధిలోనే ఇదంతా జరుగుతుందన్నారు. అరెస్టుల విషయంతో తొందరపాటు తగదని... అలా చేస్తే ఏం జరుగుతుందో ఆంధ్ర ప్రదేశ్ లో చూసామన్నారు. కాబట్టి గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను ముందు ప్రజలముందు ఉంచుతామని... తర్వాతే అరెస్టులు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

మంగళవారం,
29.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- 139వ మేడేను జయప్రదం చేయండి
- హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్

**దోర్నకల్ విశాలభారతి:**

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన గోడ పత్రికల ను సోమవారం హమాలీల ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లొ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 139వ మే డే లో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈకార్యక్రమంలో సురేష్ లింగన్న, రామ్మూర్తి ఉప్పలయ్య, వెంకన్న, బిటిసి రవి, వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు, బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలకు జీవన్ రెడ్డి కృతజ్ఞతలు



**ఆర్మూర్,విశాలభారతి:**

మండుటెండలను లెక్కచేయకుండా వేలాదిగా తరలి వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నిజామాబాద్ జిల్లా ప్రజలకు, అర్మూర్ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా వెనుదీయకుండా సభ సక్సెస్ లో కీలక పాత్ర వహించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో అభినందనీయులని ఆయన పేర్కొన్నారు.

## 6 గ్యారెంటీల అమలుకై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

- సీపీఎం ఆద్వర్యంలో ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే
- తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**మణుగూరు, విశాలభారతి:**




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్ నుండి పూల మార్కెట్ వయా అంబేద్కర్ సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ఎర్రజెండాలు చేతన పట్టుకొని వంద లాదిమందితో సోమవారం భారీ, ర్యాలీ,ప్రదర్శన వచ్చి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నూతన తహసిల్దార్ ఎం. ఇమ్మానియేల్ కు మరియు ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు లకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఊదరగొట్టి ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. కనీసం 6 గ్యారంటీలైన అమలు చేస్తారని ప్రజలు కొండంత ఆశతో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఒక్క సంక్షేమ పథకం కూడా అమలుకు నోచుకోకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేక జ్వాలలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అమలవుతుంది కానీ ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీలు అరకొరగా వస్తున్నాయని ఆరోపించారు.ఆత్మీయ భరోసా పేరుతో 12,500 ఇస్తామని అలాగే మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీలన్నీ అటకెక్కించారని ఎద్దేవా చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతువు,వికలాంగుల,ఒంటరి మహిళల పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి వాటి ఆచూకే లేదని ఆరోపించారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా వందలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక నరకయాదన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు,కొడిశాల రాములు,నైనారపు నాగేశ్వరరావు,దామల్ల లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏడూళ్ళ బయ్యారం ఎఎస్సైకి అరుదైన గౌరవం దక్కింది

- మాదకద్రవ్యాల నిర్మూలన లో బాగంగా డీజీపి చేతుల మీదుగా రివార్డ్

**పినపాక, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారం ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న రాజ్ కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. మాదాకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఆయనకు డీజీపీ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసులా ప్రజల్లోకి వెలుతూ నిజాయితీకి మారుపేరులా అంకితభావంతో పనిచేస్తూ, ఎలాంటి సవాళ్లు ఎదురైనా.. పరిష్కరించే దిశగా.. నిందుతుల గుండెల్లో రైలు పరిగెత్తేలా విధులు నిర్వహిస్తూ.. ఎస్సై రాజ్ కుమార్ ప్రత్యేక గుర్తింపు సాధించారనే చెప్పాలి. ట్రాఫిక్ నిబంధనలు, మార్గం ద్రవ్యాల గురించి నిత్యం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారని చెప్పొచ్చు. సమస్య ఉందని ఎవరైనా పోలీస్ స్టేషన్ కి వెళితే న్యాయం చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకత మార్క్ ఏర్పరచుకున్నారు. దొంగతనాలు అగాయిత్యాలు పాల్పడే వారు గంజాయి తరలించే వారిని ఎస్సై రాజకుమార్ చాకచక్యంగా పట్టుకొని కటకటాల్లోకి పంపడంలో ప్రత్యేక నైపుణ్యం కనబరుస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అతనిని సిఐ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది తదితరులు అభినందించారు.



## ప్రజాస్వామ్య విప్లవకారుడు 'అంబేద్కర్'

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లాలోని దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటులు దర్శకులు ఆర్ నారాయణమూర్తి విచ్చేయడం జరిగింది.ఆయన విగ్రహావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ "సామాజిక ప్రజాస్వామ్య విప్లవకారుడు మన అంబేద్కర్ ఆయన ఎన్నో గొప్ప పనులు చేసాడు అందులో స్త్రీల కోసం చేసిన హిందూ కోడ్ బిల్ చాలా గొప్పది అంతేకాకుండా ఇప్పుడున్న ఈ రాజకీయ పరిస్థితులలో మన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కార్ల్ మార్క్స్,అంబేద్కర్ లను కలుపుతూ లాల్ నీల్ ఏకమవ్వాలి" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం టి.సాగర్,శరత్, భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి,డి బి ఎస్ యు చిన్నయ్య, యు మహేష్,బి రమేష్,మాజీ సర్పంచ్ చంద్రప్ప,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టూరిస్టులపై దాడి హేయమైన చర్య

- నేషనల్ హ్యూమన్ రైట్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి

**సూర్యాపేట, విశాలభారతి:**

కాశ్మీర్ టూరిస్టులపై దాడి హేయమైన చర్య అని నేషనల్ హ్యూమన్ రైట్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి అన్నారు. ఉగ్రవాదుల మూకలు పహాల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ సూర్యపేట లో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం ఉగ్రవాదం నశించాలి అంటూ సోమవారం రాత్రి కొత్త బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను పాకిస్తాన్ ముసుగులో ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పర్వతం కోటా చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెహిందికార్ సందీప్, అధికార ప్రతినిధి నామ వేణు, టౌన్ అధ్యక్షులు నెల్లుట్ల వెంకటేశ్వరరావు, బాణాల ముఖేష్, బొల్లెద్దు ప్రసాద్, నాగరాజ్, శ్రీను, ధరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చరిత్రలో నిలిచిపోయే చట్టం

- ఈ చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాగా పని చేస్తుంది
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని రైతులకు,ప్రజలకు పెద్దఅంబర్ పేట తార కన్వెన్షన్ లో భూ భారతి 2025 చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ.నారాయణ రెడ్డి ప్రత్యేక అతిథి గా పాల్గొన్న నెదర్లాండ్ మాజీ మంత్రి ఐక్యరాజ్యసమితి సభ్యులు బర్ట్ కోయెండర్ పెద్ద ఎత్తున స్థానిక రైతు సోదరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త భూ భారతి చట్టం(భూమి హక్కుల రికార్డు) ద్వారా రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు.రైతుల భూములకు రక్షణ కవచంలాగ ఈ చట్టం పని చేస్తుందని,భూ భారతి ద్వార రైతులకు మేలు జరగడం తోపాటు ..వారి భూములపై అన్ని హక్కులు పొందవచ్చన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ ఆధార్ ను కూడ ఏర్పాటు చేసిందన్నారు, ఆర్ ఓ ఆర్ భూమి హక్కుల రికార్డు ను భూమిపై ఎవరు ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే ఈ రికార్డు లో పొందుపరిచి ఉంచడం జరుగుతుందని ఎవరికి ఎంత భూమి ఉందో వారికి కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డునే కార్డ్ ఆఫ్ రైట్ అంటారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అలాగే మ్యూటేషన్ లో కొనుగోలు, దానం కనక బదిలీ బాగా పంపకాల ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులలో మార్పులు చేసి పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేశారని రిజిస్ట్రేషన్ లేదా మ్యూటేషన్ కూడా ఒకేరోజు జరుగుతుందని స్లాట్ బుకింగ్ స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ ఫీజు చెల్లింపు నిర్దేశించిన తేదీనాడు భూమి చట్టంలో ఉన్న నమూనాలలో కానీ రిజిస్ట్రేషన్ లేదా స్థిరాస్తి బదలాయింపు చట్టం ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్డీవో అబ్దుల్లాపూర్మెట్ మండల ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రైతు సహకార సంఘం అధ్యక్షులు చామ కృష్ణారెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ పండుగల జయశ్రీ రాజు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల రైతు సోదరులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



## కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి

**సూర్యాపేట, విశాలభారతి:**

చత్తీస్ ఘడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్టలలో యుద్ధాన్ని తలపిస్తున్నాయని. దేశ సరిహద్దుల్లో ఉండే సాయుధ బలగాలను ఆదివాసి గూడాల వెంట మోహరించడాన్ని నిరసిస్తున్నామని వెంటనే భద్రతాబలగాలని వెనక్కి పంపించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిలుపుమేరకు వామపక్ష పార్టీలతో కలిసి నల్ల జండాలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. లింగయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు కోటయ్య, కరీం లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణాచత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, ఇజ్రాయిల్ నుంచి కొనుగోలు చేసిన డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసి ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయనీ, 3 రోజులుగా పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల పేరుతో 80 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దండ వెంకటరెడ్డి, దళిత బహుజన సంఘం నాయకులు వెంకట్ యాదవ్, టి పి టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాచూరి ప్రతాప్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏర్పుల వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 80 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట, విశాలభారతి:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై,హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవని వీటిని త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డిఎం హెచ్ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహారావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత అధికారులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
29.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**పినపాక, విశాలభారతి:**

ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 6 నుంచి 10వ తరగతి వరకు చదు వుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసు కొని ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు చదివినబడి, నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల విద్యా బోధనలను గుర్తుచేసుకొని వారిని కొని యాడారు.ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అప్పటి ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

GENERAL NEWS

## హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో
# పహల్గాం మృతులకు ఘన నివాళి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

కాశ్మీర్ పహల్గాంలోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.



ఉగ్రదాడికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ జాగృతి ప్రతినిధులు.



బీహెచ్ఈఎల్ చౌరస్తా వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న జాగృతి సభ్యులు




## ఉగ్ర దాడులను నిరసిస్తూ
## జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**మణుగూరు, విశాలభారతి:**

కాశ్మీర్ పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టు లందరూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 26 మంది ఆత్మ శాంతించుటకు కొవ్వొత్తులతో నివాళి అర్పించి మౌన పాటించారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షులు పిండిగ వెంకట్ , సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి ఒక నీచమైన చర్య అని మండిపడ్డారు. భారత దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమన్నారు. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుల తోపాటు మారుతి శ్రీనివాస్, షాబీర్ పాషా, వాసు, ప్రేమ్ కుమార్, లెనిన్, శ్రీను, పులిపాటి పాపారావు, శ్యామ్, సత్యనారాయణ, రాబిన్ కుమార్, కిరణ్, సుధీర్, దాసరి వెంకట్ ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.



## ఘనంగా సౌనమ్మ తల్లి జాతర

**నూతనకల్, విశాలభారతి:**

నూతనకల్ గ్రామంలో సౌనమ్మ తల్లి జాతరను నూతనకల్ చిల్పకుట్ల యాదవలు ఘనంగా జరుపుకున్నారు. నూతనకల్ చిల్పకుట్ల యాదవుల కుల దైవమైన సౌనమ్మతల్లిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకల్ చిలపకుంట్ల గ్రామాల నుండి మందగంపలతో బయలుదేరి కాలికి గజ్జలు కట్టి డప్పు వాయిద్యాలతో సాంప్రదాయ నృత్యాలు చేస్తూ అమ్మవారి సైన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో యాదవ సోదరులు చేసినటువంటి నృత్యాలు కటారి విన్యాసాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు బోనాలను చేసి, అందంగా అలంకరించి నెత్తి మీద పెట్టుకొని నృత్యం ' రావు రావు మల్లయ్య రాజనాల మీదికి ', ఉలింగ ఒలింగ అంటూ సౌనమ్మ తల్లిని, లింగమంతుల స్వామిని, పాలచర్లయ్యను కీర్తిస్తూ పాటలు పాడారు. గ్రామ ప్రజలు పశువులు మంచిగా ఉండి పాడిపంటలు బాగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల యాదవ కుల పెద్దలు ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తల్లి దర్శనం చేసుకొని కోరిన కోరికలు నెరవేరాలని పాలకేయాల సమర్పించి వేడుకున్నారు.



## విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ దుర్గాభవాని

**పినపాక, విశాలభారతి:**

పినపాక మండల పరిధిలోని వలస గ్రామమైన టేకులగూడెం గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే నిర్వహించారు. అసెప్టోమాటిక్ జ్వరల లక్షణాలు ఉన్న వ్యక్తుల నుండి రక్త నమూనాల సేకరించారు. సాధారణంగా కొన్నిసార్లు మన శరీరంలో ఎలాంటి లక్షణాలు లేకుండా (లోఫీవర్) జ్వరాలు వస్థాయి చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జరాలు ఈ వ్యాధులు కొన్నిసార్లు ఎలాంటి లక్షణాలు లేకుండా ఉండవచ్చు లేదా తేలికపాటి లక్షణాలు మాత్రమే ఉంటాయి అని వివరించారు. అనంతరం (ఆర్ డీ టీ) రక్త నమోనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స పరీక్షలు చేసి మందులు ఇస్తారని గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దుర్గాభవాని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు, ఎం టీ ఎస్, హెచ్ ఏ ఎస్ పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో గడ్డివాములు దగ్ధం

- షార్ట్ సర్క్యూట్ తో 4 గడ్డివాములు దగ్ధం
- సుమారు 90 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం



**గరిడేపల్లి, విశాలభారతి:**

జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. సోమవారం ఉదయం విపరీతమైన గాలి వీయడంతో విద్యుత్ స్తంభం పైన ఉన్న అల్యూమినియం వైర్లు ఒకదానిని ఒకదానిని ఒకటి తాకడం వలన నిప్పు మిరుగుపడి పక్కపక్కన ఉన్న నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. వెంటనే స్పందించిన గ్రామస్తుల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి సరైన సమయంలో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో కొప్పు లచ్చయ్య కొప్పు సైదులు కొప్పు బాలకృష్ణకు చెందిన సుమారు 15 ట్రాక్టర్ల గడ్డివాములు దగ్ధమైనాయి. ఈ ప్రమాదంలో సుమారు 90,000 ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.



## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి.
- శాంతి చర్చల పీస్ కమిటీ చైర్మన్,విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**విశాలభారతి, ఓయూ:**

మావోయిస్టు పార్టీతో రాష్ట్ర ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని,జస్టిస్ చంద్రకుమార్ కోరారు.సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆపరేషన్ కగార్ నిలిపివేసి సిపిఐ (మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఓయూ విద్యార్థి పి.ప్రశాంత్ అధ్యక్షతన జరగగా శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపకుండ ఆదివాసీలపై దమనకాండకు పాల్పడుతున్నారని ఇది సమంజసం కాదని అన్నారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివాసీలను నిర్వాసితులు చేస్తూ ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ యుద్ధంను కొనసాగిస్తోందని అన్నారు. శాంతి చర్చల కమిటీ ఉపాధ్యక్షులు జంపన్న మాట్లాడుతూ ఆదివాసుల సంక్షేమం దృష్ట్యా ఇరుపక్షాలు శాంతిని పాటించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఆవుల నాగరాజు, కోట ఆనందరావు,ఎఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్,డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ గణేష్, పిడిఎస్ యు ఓయూ అధ్యక్షులు ఆసిఫ్,పిడిఎస్ యు (విజృంభణ) కార్యదర్శి అల్లూరి విజయ్,ఆల్ ఇండియా బిసి విద్యార్థి సంఘం నాయకులు గణేష్,రాము గౌడ్, కరణ్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థులు శ్రీధర్ యాదవ్, సృజన్, రాజశేఖర్, పవన్,రాకేశ్ ,జైభీమ్ రిసెర్చ్ స్కాలర్ సునీల్ శెట్టి,విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలకేంద్రంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం

**నారాయణపేట, విశాలభారతి:**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని వెలికి తీసేందుకు చిన్నారులు చదువుతో పాటు సాంప్రదాయ కళలు నేర్చుకోవాలని సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వినాయక నటరాజ సరస్వతి మాత చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ చిన్నారులు వేసవి సెలవులను వృధా చేయాకుండా బాలకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు సీతార, తబలా, గాత్రం, కీబోర్డ్,రిథమ్, ప్యాడ్,భరతనాట్యం,జానపద నృత్యం నేర్పబడునని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి 20 రూపాయలు ఓసి,బిసి విద్యార్థులకు 50 రూపాయల అడ్మిషన్ ఫీజు ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు పేర్లు నమోదు చేసువాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలకేంద్ర సిబ్బంది వసంత్కుమార్,జ్ఞానామృత,సంగ నర్సింహులు పాల్గొన్నారు.

## గుండ్లసింగారం వంతెను త్వరగా నిర్మించాలి

- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



**నూతనకల్, విశాలభారతి:**

సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి వెంట నూతనకల్ మండలం గుండ్ల సింగారం గ్రామ శివారులో పాలేరు ఏటిపై 70 ఏళ్ల క్రింద నిర్మించిన రాతి నిర్మాణ పురాతన వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది సూర్యాపేట నుండి వరంగల్, మహాబూబాబాద్ జిల్లాల వైపు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈ వంతెన మీదుగా ప్రయాణం చేస్తుంటాయి గత ఏడాది వరదలకు వంతెన పిల్లర్ల పునాదులు కొట్టుకుపోయి, స్లాబ్ కింద హెచ్చులు ఊడి పడుతూ సువ్వలు వేలాడుతున్నాయి. పిల్లర్లు సరిగా లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయాందోళనలో ప్రయాణికులు భయపడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి కోరడం జరిగింది అని ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి త్వరితగతిన బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలియజేశారు.



## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో
## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం పెద్ద అంబర్ పేట్ కూడలిలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జై భాపు, జై భీమ్, జై సంవి దాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,ఈ కార్యక్రమం లో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్, భాస్కర్ చారి,మున్సిపల్ మాజీ చైర్మన్ పండుగుల జయశ్రీ రాజు ,మాజీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు,సిద్దంకి కృష్ణా రెడ్డి,పసుల రాజేందర్ ముదిరాజ్, వడ్డేపల్లి విజేందర్ రెడ్డి, మన్నెమ్మ రామలింగం,మల్లేష్, సీనియర్ నాయకులు బియ్య కృష్ణ గౌడ్, దండెం రాజశేఖర్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్,సుప్రసేన రెడ్డి, చింటూ, అశోక్ రెడ్డి, మధు గౌడ్,సంజీవ, రాజు శేఖర్ తో పాటు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ సెక్రెటరీ నాగార్జున, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు నాతి ప్రదీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
29.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఆపదలో ఉన్న కుటుంబానికి నీలం మధు ఆపన్న హస్తం

- బీఆర్ఎస్ సభకు వెళ్లి వస్తూ కూలీలను డీ కొట్టిన కారు
- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద ప్రమాదం
- ఇద్దరు దుర్మరణం
- తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం అందించిన నీలం
- మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఆదుకోవాలని డిమాండ్

పటాన్ చెరు,విశాలభారతి

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించి ఆదుకుంటానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన మృతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం ఎన్ఎంఆర్ యువసేన తెలంగాణ సభ్యుల ద్వారా అందించారు.

ఆదివారం వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు హాజరై తిరిగి వస్తూ అజాగ్రతతో వేగంగా వస్తున్న కారు ఇద్దరు వ్యక్తులను డీ కొట్టి రెండు కుటుంబాలను రోడ్డున పడేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద బస్వాపూర్ గ్రామానికి చెందిన బండోజు గణేష్ చారి..తాడెం సారయ్య ముదిరాజ్ సిద్దిపేటలో పని ముగించుకొని తిరిగి బస్వాపూర్ గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో రాంపూర్ క్రాసింగ్ వద్ద నిన్న రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో బిఆర్ఎస్ సభ ముగించుకుని తిరిగి వస్తున్న బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ కార్యకర్తల తూఫాన్ వాహనం( MH 26 AK 3830 ) బస్వాపూర్ గ్రామస్థులు ప్రయాణిస్తున్న బైక్ ( TS 36 4029) ని ఢీకొనడంతో జరిగిన యాక్సిడెంట్ లో హుస్నాబాద్ మండల్ బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామస్థులు మృతి చెందారు. తాడెం సారయ్యకు భార్య రేణుక ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు..ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సారయ్య కుటుంబానికి నీలం మధు బాసటగా నిలిచాడు.తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయలు అందించారు. ఈ ప్రమాదం విషయంలో బీఆర్ ఎస్ పార్టీ సైతం మానవతా దృక్పథంతో ఆలోచించి మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య. కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘాల వైస్ చైర్మన్ పెసర కుమారస్వామి, మీర్జాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్, హుస్నాబాద్ మండల్ మత్స్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, రంజిత్, మహేష్,శేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ గ్రాండ్ ఓపెనింగ్

మేడిపల్లి,విశాలభారతి:




ప్రజారోగ్య రంగంలో ముందంజలో ఉన్న ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ హైదరాబాదులో తమ మూడవ శాఖను ఉప్పల్ లో సోమవారం ఘనంగా ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు మీడియా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో 12 కోట్ల రూపాయలతో ఇండోర్ సబ్ స్టేషన్

- నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.
- సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

పటాన్ చెరు,విశాలభారతి



పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా పటాన్ చెరు పట్టణంలో ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్ చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ఏడీఏ లు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, చిట్కుల్, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి.. ప్రజలకు మంచినీటిని అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో చేపడుతున్న పనుల మూలంగా తాగునీటి పైప్లైన్లు పగిలి పోవడం మూలంగా ప్రజలకు మంచినీటి సరఫరా అంశంలో ఇబ్బందులు తలెత్తయని అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి కాలం కావడంతో ప్రజలు మంచినీటి అంశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరాను ప్రారంభించాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ స్థానిక అధికారులు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని కోరారు. రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్, ఇంద్రపురి కాలనీలలో జనాభాకు అనుగుణంగా మంచినీరు రావడంలేదని.. వెంటనే సరఫరాను పెంచాలని ఆదేశించారు. దీంతోపాటు ఇంద్రేశం సత్య సాయి వాటర్ పంప్ హౌస్ సమీపంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఇ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి, డిఈలు సుచరిత, శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి నిషేధిత జాబితా నుండి తొలగించండి

- వారసత్వంగా వచ్చిన పట్టా భూమిని ప్రోహిబిటెడ్ లో చేర్చారు
- చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ నిరసన తెలిపిన బాధితుడు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



రంగారెడ్డి జిల్లాఇబ్రహీంపట్నం మండలం మంగళ్ పల్లి పటేల్ గూడ కి చెందిన వుల్లింతల జీవన్ సర్వే నంబర్ 374 లో 1 ఎకరా 32 గుంటలు భూమి తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చింది. ఆ భూమిని 20 ఏళ్ల కిందట తన తండ్రి ఓ వ్యక్తి నుంచి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. ఈ భూమికి కొత్త పాస్ బుక్, పాత పాస్ బుక్, టైటిల్ డీడ్, పహానీ పత్రాలు అన్నీ ఉన్నా గతంలో అధికారులు చేసిన తప్పులతో వల్ల సీలింగ్ హోల్డర్ లో ఉన్న సర్వే నంబర్ లో పడింది. ప్రస్తుతం ఈ భూమిని అధికారులు నిషేదిత జాబితా లో చేర్చారనీ జీవన్ వాపోయాడు. అధికారులు , రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగిన సమస్యకు పరిష్కారం దొరుకడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా అసలు సీలింగ్ హోల్డర్ రెండు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించాడనీ, దీనిపై పూర్తి ఆధారాలతో రెవెన్యూ శాఖకు, కలెక్టర్, తహశీల్దార్, ఆర్డీవో ఆఫీసులకే గాక ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా వందకు పైగా లేఖలు రాసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు తెలిపాడు. ఇలా సంవత్సరం పాటు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విన్నపాలు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయాడు. ఈ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి, పట్టా భూమి తనకు తిరిగి ఇప్పించాలని అంటున్నారు. ఇక దీనిపై తనకు న్యాయం చేయాలని కోరుతూ.. తన భూమిలోనే ఉన్న వేపచెట్టుకు భూమి పత్రాలను కట్టడంతో పాటు అదే చెట్టుకు తాను కూడా తలకిందులుగా వేలాడుతూ నిరసన వ్యక్తం చేశాడు. దీనికి సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్ గా మారింది. గతంతో కూడా బాధితుడు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపాడు. అయినా నేటికీ సమస్య పరిష్కారం కలేదని వాపోయాడు.



## కోహెడలో దొంగల ముఠా బీభత్సం..

- 30 గొర్రెలను అపహరించిన దుండగులు
- ఎనిమిది మంది దొంగలు 30 గొర్రెలను ఎత్తుకెళ్లిన వైనం
- అబ్దులాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

గొర్రెల మందకు కాపలాగా ఉన్న ఓ వ్యక్తి పై దాడి చేసి 30 గొర్రెలను ఎత్తుకెళ్లిన ఘటన అబ్దులాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామంలో ఎనిమిది మంది గుర్తు తెలియని దుండగులు సోమవారం ఉదయం బీభత్సం సృష్టించారు. గొర్రెల మందకు కాపలాగా ఉన్న కోహెడ గ్రామానికి చెందిన రాసురి నవీన్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. అలాగే అతని బావమరిది రావుల శ్రీకాంత్ తో కలిసి ఆదివారం రాత్రి తన తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా.. వీరిద్దరూ గొర్రెల మందకు కాపలాగా ఉన్నారు. అయితే సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఎనిమిది మంది దుండగులు గొర్రెల మంద పై దాడి చేయగా రాసురి నవీన్, రావుల శ్రీకాంత్ లు వారిని ప్రతిఘటించగా దానిలో రాసురి నవీన్ ను కత్తులతో తీవ్రంగా గాయపరచి.. తమ వెంట తెచ్చుకున్న వాహనంలో 40 గొర్రెలను దొంగలించుకుపోయారు. ఈ దాడిలో రాసురి నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు ఆయనను ఎల్బీ నగర్ లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు. కాగా వైద్యులు ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..

## పల్లీలు ఊపిరితిత్తులలో ఇరుక్కుని చిన్నారి మృతి

- అబ్దుల్లాపూర్ మెట్టు లష్కర్ గూడ లో విషాదం

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:



ముక్కు పచ్చలారని చిన్నారులకు ప్రమాదం ఎటు నుండి పొంచి ఉంటుందో ఊహించలేము ఓ నాలుగు సంవత్సరాల చిన్నారి పల్లీలు తింటుండగా ఆకస్మత్తుగా గొంతులో చిక్కుకొని ఊపిరాడక మరణించిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్టు లష్కర్ కూడా గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లస్కర్ కూడా గ్రామానికి చెందిన బండారి తన్విక (4) ఆదివారం మధ్యాహ్నం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటం తల్లిదండ్రులు గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం హైదరాబాదు లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం చిన్నారిని పరీక్షించిన వైద్యులు వేరుశనగ పల్లి ఊపిరితిత్తులలో ఇరుక్క పోవడం వల్ల సరిగా శ్వాస తీసుకోలేకపోతుందని దానికోసం ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. అనంతరం ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో చిన్నారి తన్విక చికిత్స పొందుతూ మృతి చెందిందని వైద్యులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు బండారి మహేశ్వరి శ్యాం సుందర్ ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు తెలిపారు.




మే డే వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి,విశాలభారతి:

గచ్చిబౌలి చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద మేడే వాల్ పోస్టర్ లను సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ మేరకు శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ,రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ లు పాల్గొని మాట్లాడారు.మే1న 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పోరాట స్ఫూర్తితో ఆనాడు చికాగో నగరంలో1889 మే1 జరిగిన కార్మిక వర్గ పోరాటంలో ఎనిమిది గంటల పని దినం ఉండాలని వీరోచిత పోరాటంలో ఎంతో మంది ప్రాణ తర్పణం చేశారన్నారు. ఆ ప్రాణ త్యాగాల స్ఫూర్తితో వచ్చిన జెండానే ఎర్రజెండా అని తెలిపారు. ప్రపంచం మొత్తం మే 1న కార్మికుల పండుగ జరుపుకుంటున్నారని,మన దేశంలో కార్మిక వర్గం కూడా మేడే ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలు,సాంబ వీరేష్,సంతోష్,ఆటో కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో...

- వాలీబాల్, కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్
- తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్

పటాన్ చెరు(రామచంద్రాపురం), విశాల భారతి

అమృత సత్తయ్య కొల్లూరు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో వాలీబాల్ కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రానగర్ గద్దర్ సర్కిల్ వద్ద వాలీబాల్ టోర్నమెంట్ మే నెల 4 నుండి 5 వ తేదీలలో రెండు రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలిపారు. సోమవారం టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కొల్లూరి భరత్ టోర్నమెంట్ వివరాలను వెల్లడించారు. మొదటి బహుమతి రూ.99,999, రెండవ బహుమతిగా రూ.55,555 నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కబడ్డీ టోర్నమెంట్ 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు జరుగుతాయని చెప్పారు. మొదటి బహుమతి రూ.99,999, రెండవ బహుమతి రూ.55,555, మూడవ బహుమతి రూ.33,333 గెలుపొందిన జట్లకు నగదు బహుమతిగా ఇవ్వనున్నట్టు తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, క్రీడాకారులు తప్పనిసరిగా షూ ధరించాలని అన్నారు. టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు 98496 23792(విక్రమ్), 96665 15155(వివేక్), 91772 91188(ప్రశాంత్) నంబర్లను సంప్రదించాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## కాజోల్ నట వారసురాలు



ఐదేళ్ల క్రితం నైసా వేరు.. ఇప్పటి నైసా వేరు! ఇంత నైసుగా ఎలా మారిందో కానీ, ఇటీవల నటవారసురాలి ఫోటోషూట్ల దూకుడు అమాంతం పెరిగింది. ప్రతి ఈవెంట్లోను తల్లి కాజోల్ తో పోటీపడి ఫోటోగ్రాఫర్స్ కి ఫోజులిస్తోంది. మమ్మీని మించి నైసా నైసుగా దర్శనమిస్తోంది. తనతో కలిసి ఈవెంట్లలో బోలెడంత సందడి చేస్తోంది. అది పెళ్లి వేడుక లేదా సినిమా ఈవెంట్, లేదా ఇంకేదైనా కానీ కాజోల్ తో పాటు నైసా దేవగన్ కనిపిస్తోంది. మునుపటితో పోలిస్తే నైసా దేవగన్ గ్లామరస్ వేషధారణలు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. నేటి జెన్ జెడ్ నటవారసురాళ్లతో పోటీపడుతూ ఈ బ్యూటీ అందాలను ఆరబోస్తోంది. తాజాగా నైసా దేవగన్ కొత్త అవతారంలో కనిపించింది. పదహారణాల దేశీ గాళ్ లా పట్టు పరికిణీలో గుబులు రేపింది. ఎరుపు, గోల్డ్ మిశ్రమ రంగు పరికిణీ దానికి కాంబినేషన్ గా బిస్కెట్ కలర్ టాప్ ధరించి మెడలో కాంబినేషన్ వజ్రాల హారం ధరించి నైసా ధగధగా మెరిసిపోతోంది. 22 ఏళ్ల నైసా అందచందాలు మైమరిపిస్తున్నాయి. ఈ లుక్ చూడగానే నైసా నైసుగుందమ్మా! అంటూ అభిమానులు తన అందాన్ని పొగిడేస్తున్నారు. ఇదే హుషారులో నైసా సినీ ఎంట్రీ ఇస్తుందని ఊహిస్తున్నారు. ఇప్పటి వరకూ కాజోల్- అజయ్ దేవగన్ తమ కుమార్తె సినీఎంట్రీ గురించి ఎలాంటి హింటూ ఇవ్వలేదు. ఇటీవల నైసా దేవగన్ తన తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ నటిగా మారాలని కోరుకోవడం లేదని కాజోల్ వెల్లడించడం నిరాశ కలిగించింది. ప్రస్తుతానికి నైసా స్టడీస్ పైనే దృష్టి సారిస్తోందని సమాచారం.

## నాని బుకింగ్స్ తోనే బిజి



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటించిన హిట్ 3 సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ సినిమాను శైలేష్ కొలను తెరకెక్కించారు. హిట్ యూనివర్స్‌లో మూడో భాగంగా వస్తున్న ఈ సినిమా మే 1న థియేటర్లలో సందడి చేయబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్, ట్రైలర్‌లు, గ్లింప్స్‌తో సినిమాపై మంచి హైప్ క్రియేట్ అయ్యింది. ప్రత్యేకించి ఈసారి నాని చాలా నమ్మకంగా కనిపిస్తున్నాడు. హిట్ 1, హిట్ 2 సినిమాలకు మంచి రెస్పాన్స్ వచ్చిన తర్వాత, హిట్ 3ను మరింత భారీ స్థాయిలో తీసుకొచ్చారు. నాని సరికొత్త షేడ్స్ చూపించనున్న ఈ సినిమా, కథలో మలుపులతో ప్రేక్షకులను థ్రిల్ చేయబోతోందని ట్రైలరే చెప్పేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల్లో భారీ స్థాయిలో ఆసక్తి ఏర్పడింది. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, జనరల్ ఆడియన్స్ నుంచి కూడా సినిమాపై మంచి రెస్పాన్స్ వస్తోంది. లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం, హిట్ 3 అడ్వాన్స్ బుకింగ్స్ దుమ్మురేపుతున్నాయి. యుఎస్‌లో మాత్రమే ప్రీమియర్ షోల ద్వారా ఇప్పటివరకు 2 కోట్ల రూపాయలకు పైగా కలెక్షన్స్ వచ్చాయని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్ సిటీలోనే తొలి రోజు బుకింగ్స్ 1.5 కోట్ల రూపాయలు దాటి పోయాయి. బుక్‌మైషోలో ఇప్పటికే 50 వేలకు పైగా టిక్కెట్లు సేల్ అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఓపెనింగ్ డే అడ్వాన్సులు సుమారు 5 కోట్ల రూపాయల దాకా నమోదయ్యాయని సమాచారం. ఇంకా అసలు ఫన్ను మిగిలే ఉంది. మే 1న రిలీజ్ నేపథ్యంలో, నేటి నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా మాస్ సెంటర్స్, మల్టీప్లెక్స్‌లలో హిట్ 3కు భారీ ఓపెనింగ్ కనిపించేలా ట్రెండ్ కొనసాగుతోంది. తొలిరోజు వసూళ్ల పరంగా కూడా ఈ సినిమా నాని కెరీర్‌లో బెస్ట్ ఓపెనింగ్ అందుకునే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన ప్రీ రిలీజ్ బజ్‌ని బట్టి చూస్తే హిట్ 3కు టాక్ నెగటివ్ కాకపోతే మినిమమ్ హిట్ అయితే ఖాయం అంటున్నారు విశ్లేషకులు. స్టోరీ, న్యారేషన్ పక్కాగా ఉంటే ఇది బాక్సాఫీస్ వద్ద మేజర్ సక్సెస్ అవ్వడం ఖాయం. ముఖ్యంగా నాని బ్లాక్‌బస్టర్ ట్రాక్‌లో మూడో విజయం కూడా ఖరారు కావొచ్చని అభిమానులు నమ్ముతున్నారు. మరి మే 1న హిట్ 3 ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో



తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమిళ తండ్రి, తెలుగు తల్లికి 1998లో ఆగస్టు 21న డింపుల్ హయతి జన్మించింది. పుట్టడం ఏపీలో అయినా పెరగడం మాత్రం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం కొన్ని జాతకాలు, ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుని తన పేరుకు ముందు హయతిని జత చేసుకుంది. టాలీవుడ్‌లో ఈమెకు చాలా ప్రయత్నాల తర్వాత అవకాశం దక్కింది. మొదటి సినిమా విజయం దక్కించుకోక పోవడంతో ఆఫర్ల కోసం ఎక్కువ రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఐటెం సాంగ్స్‌కి, వెబ్ సిరీస్‌లకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాస్త సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తే తమిళనాట ఈ అమ్మడికి వరుస ఆఫర్లు దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.